క్లుప్తంగా

13న నేత్ర వైద్య శిబిరం

చీపురుపల్లి: పట్టణానికి చెందిన మానవీయత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు బి.వి.గోవిందరాజులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఆంజనేయపురంలో 13న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్న శిబిరంలో విజయనగరం పుష్పగిరి కంటి ఆస్పత్రి వైద్యులు సేవలందిస్తారని తెలిపారు. కంటి సమస్యలు ఉన్న ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చీపురుపల్లిరూరల్: మండలంలోని పి.కె.పాలవలస విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధి గ్రామాలకు గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆర్ఈసీఎస్ ఏడీ బి.జగన్నాథం బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో నూతన పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయనున్నందున సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

రామవరంలో వైద్యశిబిరం



రోగులకు మందులు అందజేస్తున్న ఎంపీపీ హైమావతి

గంట్యాడ: మండలంలోని రామవరంగ్రామంలో సాయి సూపర్ స్పెషాలటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎంపీపీ పీరుబండి హైమావతి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేట్ ఆస్పత్రులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సేవలందించడం, గ్రామాలను దత్తత తీసుకోవడం అభినందనీయమన్నారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు వైద్యులు వివిధ వైద్యపరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఉప సర్పంచ్ పాశల అప్పలనాయుడు పాల్గొన్నారు.

సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం కండి



లబ్ధిదారులకు సూచనలు చేస్తున్న ఎంపీడీఓ వేదవతి

బొండపల్లి: మండలంలోని జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి ఉగాది నాటికి సాముహిక గృహప్రవేశాలకు సిద్ధం కావాలని ఎంపీడీఓ ఏ.వేదవతి లబ్ధిదారులకు సూచించారు. గొట్లాం పంచాయతీ జియ్యన్నవలస గ్రామంలోని జగనన్న లే అవుట్‌లలో ఇళ్ల నిర్మాణాలను బుధవారం ఆమె పరిశీలించారు. ఎంపీడీఓ మాట్లాడు లేఅవుట్‌లో పట్టాలు పొందిన వారంతా పనులు ప్రారంభించినప్పటికీ ఇంకా నిర్మాణాలు పూర్తికాలేదని అన్నారు. వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలను వేగవంతం చేయాలని, అవసరమైన వారికి ఇసుక, సిమెంట్ అందించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. హౌసింగ్ ఏఈఈ రమణరాజు, పంచాయతీ కార్యదర్శి నారాయణమ్మ తదితరులు ఆమె వెంట ఉన్నారు.

పీహెచ్‌సీలో విజిలెన్స్ తనిఖీలు



విజిలెన్స్ అధికారులతో పీహెచ్‌సీ వైద్యసిబ్బంది

వేపాడ: బొద్దాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ)లో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ బి.సింహాచలం బృందం బుధవారం తనిఖీలు నిర్వహించింది. సిబ్బంది హాజరు, రోగులు, గర్భిణులకు అందిస్తున్న సేవలు, ఓపీ, వైద్య పరికరాలు, మందుల నిల్వలను పరిశీలించారు. వైద్యసిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ భారతి, పీహెచ్‌సీ వైద్యాధికారి సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్‌కు సహకరించండి



మాట్లాడుతున్న ఎంపీపీ సింహాద్రిఅప్పలనాయుడు

దత్తిరాజేరు: ఉపాధి హామీ పథకంలో భాగంగా 2021-22 ఆర్థిక సంవత్సరంలో మండలంలో చేపట్టిన పనులపై నిర్వహించనున్న సోషల్ ఆడిట్(సామాజిక తనిఖీ)కు ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు, సచివాలయాల సిబ్బంది సహకరించాలని ఇంజినీర్లు అసిస్టెంట్‌లు సహకరించాలని ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ ఏపీఓ ఎం.సత్యవతి అధ్యక్షతన ఆడిట్, ఉపాధి హామీ సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ సోషల్ ఆడిట్ సిబ్బంది గ్రామాలకు వచ్చినప్పుడు టెక్నికల్ అసిస్టెంట్లు దగ్గరుండి పనులు చూపించాలని ఆదేశించారు. ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



కొత్తవలస: పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



గుర్ల: పథకాలను వివరిస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, తదితరులు

గుర్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పార్టీలకతీతంగా ప్రతి ఇంటికీ అందిస్తున్న సంక్షేమం, గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను, అవినీతిరహిత పాలన ను చూసి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ప్రజలను కోరారు. మండల కేంద్రంలో బుధవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, కోలాటాలతో జెడ్పీ చైర్మన్‌కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ గుర్ల గ్రామస్తులకు ఈ మూడున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో సుమారు రూ.11 కోట్లు వివిధ పథకాల రూపంలో అందించామని చెప్పారు. ఇన్ని కోట్ల రూపాయల్లో ఒక్క రూపాయి కూడా అవినీతి జరగకుండా నేరు లబ్ధిదారుల ఖాతాల్లో జమ య్యాయని, ఈ ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీలకు చేతులు తడపాల్సి వచ్చేదని గుర్తు చేశారు. టీడీపీ హయాంలో ఆ పార్టీ సానుభూతి పరులకు మాత్రమే ఇళ్లమంజూరు చేశారని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక అర్హతే ప్రామాణికంగా మండలంలో వందలాది కుటుంబాలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేశామని చెప్పారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించి, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను ఆరాతీశారు. ఎంపీపీ పొట్నూరు ప్రమీల, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి. సూర్యనారాయణరాజు, వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, ఎంపీడీఓ కల్యాణి, తహసీల్దార్ పద్మావతి, సర్పంచ్ ఇజ్జిరోతు రమణమ్మ, ఎంపీటీసీ సతివాడ సూర్యకాంతం, వైఎస్సార్‌సీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు, అంబల్ల చిన్నారావు, కెంగువ మధుసూదనరావు, జమ్ము స్వామినాయుడు, ఇజ్జిరోతు ప్రసాద్, సతివాడ సీతారాం, చందక రమేష్, మంత్రి వెంకటరమణ, సారికి భానుచంద్రరావు పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమ ఆనందం

కొత్తవలస: వైఎస్సార్‌సీపీ అందిస్తున్న సంక్షేమ పథకాలతో పేదల జీవనప్రమాణాలు మెరుగుపడ్డాయని, ఇంటింటా సంక్షేమ ఆనందం కనిపిస్తోందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని కుమ్మరివీధి,నాగేశ్వరరావు కాలనీల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సర్పంచ్ మచ్చ ఎర్రారామస్వామి,ఎంపీటీసీ లెంక అనూష ఆధ్వర్యంలో కాలనీ వాసులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ప్రతీ ఇంటికి వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ బొంతల వెంకటరావు, వార్డు మెంబర్లు ఏడుకొండలు, రఘు, కారుమూరి కృష్ణ, బాలరాజు, నాయకులు పెనగంటి చెల్లయ్య, లెంక రామన్నపాత్రుడు సింగంపల్లి గణేష్,జామి ఈశ్వరరావు, ఆదిరెడ్డి అప్పన్న పాల్గొన్నారు.

పాడి రైతులకు అండగా ప్రభుత్వం



పశువుల అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

గుర్ల: పాడి రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటోందని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండలానికి ప్రభుత్వం సమకూర్చిన వైఎస్సార్ సంచార పశుఆరోగ్యసేవ అంబులెన్స్‌ను మండల కేంద్రంలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయం వద్ద బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న మూగజీవాలను రైతులు పశు ఆస్పత్రు లకు తరలించడానికి ఇబ్బందులు పడేవారని, ఇక పై ఆ ఇబ్బందులు ఉండవని అన్నారు. పశువుల చెంతకే అంబులెన్స్, వైద్య సిబ్బంది వచ్చి సేవలందిస్తారని తెలిపారు. పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్. రమణ, ఎంపీపీ పొట్నూరు ప్రమీల , జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, ఏడీ రమణాచలం, సర్పంచ్ ఇజ్జిరోతు రమణమ్మ, ఎంపీటీసీ సతివాడ సూర్యకాంతం పాల్గొన్నారు.

ఘనంగా మరిడిమాంబ తీర్థం



పోటీల్లో పరుగు తీస్తున్న ఎద్దులు

లక్కవరపుకోట: మండలంలోని రంగరాయపురం గ్రామదేవత మరిడిమాంబ అమ్మవారి తీర్థం బుధవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి గ్రామస్తులు ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. తీర్థం సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్ల పరుగు పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. విజేతలకు నిర్వాహకులు నగదు బహుమతులు అందజేశారు.

ఆర్థిక సాయం



బాధిత కుటుంబానికి నగదు అందజేస్తున్న శానిటరీ సూపర్‌వైజర్, తదితరులు

కొత్తవలస: కొత్తవలస మేజర్ పంచాయతీ పరిధిలో పంప్ ఆపరేటర్‌గా పనిచేసిన బోని పెద్దలు ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. మృతుడి కుటుంబానికి సర్పంచ్ మచ్చా రామస్వామి, పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది రూ.20వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ నగదు మొత్తాన్ని మృతుడి భార్య మహాలక్ష్మికి పంచాయతీ శానిటరీ సూపర్‌వైజర్ ప్రసాద్, వార్డు మెంబర్ గాలి అప్పారావు బుధవారం అందజేశారు.

ఆస్పత్రికి సామగ్రి వితరణ

కొత్తవలస రూరల్: అప్పన్నపాలెం వద్ద ఉన్న జిందాల్ స్టెయిన్‌లెస్ హిస్సార్ లిమిటెడ్ వారు వియ్యంపేట పీహెచ్‌సీకి రూ. 50,000 విలువైన సామగ్రిని అందించారని డాక్టర్ గోపాలకృష్ణ బుధవారం తెలిపారు. ఇక ఇన్వర్టర్, రెండు కంప్యూటర్లు, బీపీ ఆపరేటర్, ఫోకస్ ల్యాంపులను అందించారని చెప్పారు. జిందాల్ కంపెనీ హెచ్ఆర్ గోపాలకృష్ణకు వైద్యాధికారి ధన్యవాదాలు తెలిపారు.

సమష్టి కృషితో విజయం సాధిద్దాం


- వైఎస్సార్‌సీపీ సమావేశంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య



పార్టీ నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గజపతినగరం: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మళ్లీ విజయం సాధించడమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు అంతా సమన్వయంతో పని చేద్దామని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంపై స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ నాయకులతో బుధవారం సమావేశమయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో గృహసారథులు, సచివాలయ కన్వీనర్‌లు, పార్టీ నాయకులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, జేసీఎస్ మండల కన్వీనర్‌లు,ఎంపీటీసీలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధిని వివరించాలని, 'మా నమ్మకం నువ్వే జగన్' కిట్లను ప్రజలకు అందించి, వారి అభిప్రాయాలను సేకరించాలని చెప్పారు. పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్ కుమార్, ఏఎంసీ చైర్మన్ వి.ముత్యాలనాయుడు, దత్తిరాజేరు,బొండపల్లి ఎంపీపీలు సింహాద్రి అప్పలనాయుడు, చల్లా చల్లంనాయుడు, గజపతినగరం,దత్తిరాజేరు,బొండపల్లి,గంట్యాడ,జామి మండలాల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు,కడుబండి రమేష్ నాయుడు,ఈదుబిల్లి కృష్ణ, వర్రి నరసింహమూర్తి, గొర్లె రవికుమార్, బొండపల్లి జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాష్, మాజీ జెడ్పీటీసీ ఎం.శ్రీధర్, గజపతినగరం మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు సామంతుల పైడిరాజు, సీనియర్ నాయకులు మండల సురేష్, బెల్లాన త్రినాథరావు, రెడ్డి పద్మావతి, కె.సుబ్రహ్మణ్యం, కె.పైడిపునాయుడు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ భాస్కరరావు ,అధ్యాపకులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి శ్రీరామ్ జూనియర్ కళాశాల విద్యార్థినులు సీహెచ్.విశాలాక్షి, ఎం.భవాని జిల్లాస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని ప్రిన్సిపాల్ ఎం.భాస్కరరావు బుధవారం తెలిపారు. ఈనెల 10,11,12 తేదీల్లో నూజివీడులో నిర్వహించనున్న 41వ సీనియర్ షూటింగ్ బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. విద్యార్థినులను ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపక సిబ్బంది అభినందించారు.

రూ.16 కోట్లతో ఇంటింటికీ కుళాయిలు

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

వేపాడ: మండలంలోని 70 గ్రామాల్లో ఇంటింట తాగునీటి కుళాయిల ఏర్పాటుకు రూ.16 కోట్లు మంజూరయ్యాని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యేతో పాటు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అతిథు లుగా హాజరయ్యారు. అధికారులు శాఖల వారీగా ప్రగతి నివేదికలను సభకు చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా మండలంలో ఇప్పటికే 50 గ్రామాల్లో మొదటి దశలో రూ.7 కోట్లతో వాటర్ ట్యాంకుల నిర్మాణం, బోర్ల తవ్వకాలు, ఇంటింట కుళాయిల ఏర్పాటు పనులు జరుగుతున్నాయని చెప్పారు. రూ.16 కోట్లతో రెండో దశ పనులకు ఎస్టిమేట్లు సిద్ధం చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. అలాగే 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా 9 సచివాలయాల పరిధిలో తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరయ్యాయని, పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లాకు విధించిన లక్ష్యం పూర్తయినప్పటికీ ఇంకా రైతుల వద్ద ఉన్న ధాన్యం నిల్వలను సేకరించేందుకు అధికారు లు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. సోంపురం, ముకుందపురం, బల్లంకి, దబ్బిరాజుపేటలోని జగనన్న లేఅవుట్లలో స్థలం చదును చేయడం, ఇతర సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. అలాగే సోంపురం-ఆనందపురం రోడ్డు విస్తరణకు సంబంధించి వేపాడ, సోంపురం, అరిగిపాలెం గ్రామాల్లో ఇళ్ల తొలగింపు, తదితర అంశాలపై ఆయా గ్రామస్తులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ కృష్ణంరాజును ఆదేశించారు. హౌసింగ్ డీఈ శ్రీనివాసన్ మాట్లాడుతూ మండలంలో 967 ఇళ్లకు 598 నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలిన వాటిని ఉగాది నాటికి పూర్తిచేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ప్రజాప్రతినిధులను కోరారు. రెవెన్యూ సమస్యలను సంబంధిత సిబ్బంది సకాలంలో పరిష్కరించకపోవడంతో రైతులు ఇబ్బందులుపడుతున్నారని చినగుడిపాల, వావిలపాడు సర్పంచ్‌లు రామునాయుడు, రాజేశ్వరి సభ దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ సభ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, నెడ్ క్యాప్ డైరెక్టర్ సీహెచ్ పద్మావతి, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ పట్నాయక్, ఏఓ యశ్వంతరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రత్యేక ఆధార్ కేంద్రాలు



కళాశాలలో ఆధార్ సేవలను పర్యవేక్షిస్తున్న ఎంపీడీఓ రామకృష్ణరాజు

చీపురుపల్లి: విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఆధార్ కేంద్రాలను కళాశాలలు, పాఠశాలల్లో ఏర్పాటు చేస్తోందని ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు చెప్పారు. పట్టణంలోని జి.వి.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాలుగు రోజుల పాటు సేవలందించేలా ఈ నెల 7వ తేదీన ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ నెల10వ తేదీ వరకు కళాశాలలో ఆధార్ కేంద్రం కొనసాగుతుందని, కళాశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతీ అయిదు , పదిహేను సంవత్సరాలకు ఒకసారి ఆధార్‌లో ఫొటోలను నవీకరించుకోవాల్సి ఉందన్నారు. అందులో భాగంగానే పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక ఆధార్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఫొటోతో పాటు ఫోన్ నంబర్, అడ్రస్ ఇలా ఏవైనా సవరణలు ఉన్నా చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ఈసేవలను ప్రభుత్వం ఉచితంగానే అందజేస్తోందన్నారు. ఆయన వెంట ఈఓపీఆర్డీ అన్నపూర్ణాదేవి ఉన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయం



'మా నమ్మకం నువ్వే జగన్' కిట్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

- ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

గజపతినగరం: బడుగు, బలహీన వర్గాలు, పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని ఇంటింటికీ వివరించేందుకు గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో 'మానమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం నిర్వహించనున్నామని చెప్పారు. ప్రజాసంకల్పయాత్రలో ప్రజలకు ఇచ్చిన మాటను, ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల్లో 99 శాతం ఈమూడున్నరేళ్ల పాలనలోనే సీఎం జగన్ అమలు చేసి చూపించారన్నా రు. గత టీడీపీ ప్రభుత్వం, నేటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పాలన, అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు ఒకసారి బేరీజు వేసుకోవాలని కోరారు. అర్హతే ప్రామాణికంగా పార్టీలకతీతంగా పథకాలు, ఇళ్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. టీడీపీ హయాంలో అరకొరగా అమలు చేసిన పథకాలు సైతం ఆ పార్టీ సానుభూతి పరులకు, జన్మభూమి కమిటీలకు లంచాలు ఇచ్చే వారికే అందేవని గుర్తు చేశారు. రైతులు విత్తనాలు,ఎరువుల కోసం మండల కేంద్రాల్లో వ్యవసాయ శాఖ కార్యాలయాల వద్ద నడిరోడ్డుపై మండుటెండల్లో పడరాని పాట్లు పడేవారని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువులు, సాగు సంబంధిత సేవలన్నీ అందుతున్నాయని వివరించారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడి కుమారుడు లోకేష్ చేస్తున్న పాదయాత్రను ప్రజలు పట్టించుకోవడం లేదని అన్నారు. అనంతరం 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమానికి సంబంధించిన కిట్లను ఆవిష్కరించారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, గజపతినగం మండలం వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, తుమికాపల్లి సర్పంచ్ బెల్లాన త్రినాథరావు, జేసీఎస్ మండల కన్వీనర్ కె.సుబ్రహ్మణ్యం, సీనియర్ నాయకుడు పప్పల గురినాయుడు పాల్గొన్నారు.

వేతనదారుల హాజరు పెంచేలా చర్యలు



ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ చలం నాయుడు

బొండపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఉపాధి హామీ పనులకు వేతనదారుల హాజరు పెంచేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ చల్ల చలంనాయుడు ఆ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు.మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి పనులకు హాజరవుతున్న వారి సంఖ్య తక్కువగా ఉందన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని, ప్రస్తుతం చెరువుల్లో నీరు ఉన్నందున, రైతులకు ఉపయోగపడేలా ఇతర పనులను చేయించాలని సూచించారు. ఎంపీడీఓ ఏ.వేదవతి, ఏపీఓ బి.కృష్ణవేణి, ఈసీ సన్యాసిరావు పాల్గొన్నారు.

రైతుల సమక్షంలోనే భూసర్వే

బొండపల్లి: సమగ్ర భూరీసర్వేను గ్రామాల్లో రైతుల సమక్షంలోనే నిర్వహించాలని ఎంపీపీ చల్ల చలంనాయుడు అన్నారు. బి.రాజేరులో చేపట్టనున్న భూసర్వేపై బుధవారం గ్రామసభ నిర్వహించారు. సర్వే చేసే సమయంలో పొలాల వద్ద ఉండాలని రైతులను కోరారు. రైతుల నుంచి అభ్యంతరాలు వస్తే వాటిని పరిశీలించిన తర్వాతే సర్వే చేయాలని సిబ్బందికి సూచించారు. సర్పంచ్ ఈదుబిల్లి కృష్ణ,సమగ్ర భూసర్వే ప్రత్యేక డిప్యూటీ తహసీల్దార్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

పౌష్టికాహారంతో రక్తహీనతకు చెక్

జామి: పౌష్టికాహారం తీసుకోవడం వల్ల రక్తహీనతక సమస్యకు చెక్ చెప్పవచ్చని హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.అనిల్‌ప్రేమ్‌కుమార్ అన్నారు. పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా శాశనపల్లి గ్రామంలో మహిళలకు పౌష్టికాహారం ఆవశ్యకతపై బుధవారం అవగాహన కల్పించారు. కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. 9 నుంచి 21 ఏళ్ల లోపు ఆడపిల్లలంతా సఖి గ్రూపుల్లో, నూతన వివాహితులు సహేలీ గ్రూపుల్లో చేరాలని చెప్పారు.ఎంఎల్‌హెచ్ రేవతి, ఏఎన్ఎం ఈశ్వరమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


సహేలి గ్రూపు సభ్యులకు అవగాహన

శృంగవరపుకోట: వెంకటరమణపేట గ్రామంలో సహేలీ గ్రూపు సభ్యులకు ఐసీడీఎస్ పీఓ ఉమ ఆధ్వర్యంలో సహేలీ గ్రూపులపై బుధ వారం అవగాహన కల్పించారు. పీఓ మాట్లాడుతూ 18-21 ఏళ్ల మహిళల్లో వివాహం అయి ఏడాది పూర్తయినవాళ్లు, పిల్లలు లేని వాళ్లు గ్రూపు సభ్యులుగా చేరవచ్చన్నారు. వీరికి వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం,గర్భందాల్చిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పిల్లల పోషణ తదితర అంశాలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుశీల, బొద్దాం పీహెచ్‌సీ వైద్యాధికారి రమాదేవి,హెచ్ఎస్ వెంకటలక్ష్మి,గీత,అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రగ్స్ జోలికి పోవద్దు

లక్కవరపుకోట: యువతా మేలుకో భవతను మలచుకో, డ్రగ్స్‌ను వదులుకో అంటూ ఎస్ఐ ఎం.ముకుందరావు ఆధ్వర్యంలో పోలీస్‌లు మండలంలోని పలు ప్రధాన జంక్షన్‌లలో బుధవారం ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈఫ్లెక్సీలను గోల్డుస్టార్ జంక్షన్, సంతపేట, సోంపురం,ఎల్.కోట జంక్షన్‌లలో ఏర్పాటు చేశామన్నారు.యువత డ్రగ్స్ బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.

పౌష్టికాహార కిట్ల పంపిణీ



పౌష్టికాహార కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు

దత్తిరాజేరు: స్థానిక పీహెచ్‌సీలో మండలానికి చెందిన అయిదుగురు క్షయవ్యాధిగ్రస్తులకు అరబిందో కంపెనీ యాజమాన్యం సమకూర్చిన పౌష్టికాహార కిట్లను ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు బుధవారం పంపిణీ చేశారు. వైద్యాధికారి ఆనంద్‌కుమార్, వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, మండల ఇంజినీరింగ్ అధికారి రమ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 110 మంది ఎంపిక

గజపతినగరం: సెక్యూరిటీ గార్డు ఉద్యోగాలకు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం నిర్వహించిన జాబ్ మేళాకు 210 మంది యువకులు హాజరయ్యారు. వీరిలో 110మందిని ఎంపిక చేసినట్లు సీఐ ఎల్.అప్పలనాయుడు తెలిపారు. 70 మంది రక్ష కంపెనీకి , 40 మంది జీవీకే క్లైరోస్ కంపెనీకి ఎంపికయ్యారని చెప్పారు. ఎస్ఐ గంగరాజు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

గజపతినగరం: స్థానిక సాయిసిద్ధార్థ విద్యాసంస్థల ప్రాంగణంలో గజపతినగరం ఏరియా ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం రక్తదానం శిబిరం నిర్వహించారు. 45 మంది విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారని సాయిసిద్ధార్థ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు పాల్గొన్నారు.

ఆదాయ పన్ను,జీఎస్టీపై అవగాహన

శృంగవరపుకోట: స్థానిక డిగ్రీ కళాశాలలో కామర్స్ డిపార్ట్‌మెంట్ హెచ్ఓడీ జి.వీరన్న ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆదాయపన్ను, జీఎస్టీ, ఈ-పేపర్ తదితర అంశాలపై బుధవారం అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ సీహెచ్.కేశవరావు మాట్లాడుతూ పన్నుల విధానం, జీఎస్టీపై తెలుసుకోవాలన్నారు. బెంగళూరుకు చెందిన ఓ కంపెనీ ఎండీ బాలకృష్ణ వివిధ పన్నుల గురించి ఆన్‌లైన్‌లో విద్యార్థులకు వివరించారు. అధ్యాపకులు చల్లా శ్రీనివాసరావు, డాక్టర్ సి.వి. రవీంద్రనాథ్, పి.భాస్కర్, శ్రీ లక్ష్మి పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

గజపతినగరం రూరల్: మండలంలోని మధుపాడ గ్రామ పరిసరాల్లో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని ఎస్ఐ గంగరాజు తెలిపారు.వీరి నుంచి రూ.16,060 నగదు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశామని చెప్పారు.

పాఠశాల సందర్శన

వేపాడ: ఆకులసీతంపేట ప్రాథమిక పాఠశాలను సోంపురం స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ బాలభాస్కర్ బుధవారం సందర్శించారు. విద్యార్థులకు గణితం పరీక్ష నిర్వహణతో పాటు లెసెన్ ప్లాన్, డైరీలు, వర్క్ బుక్స్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

సర్వే వేగవంతం చేయాలి

చీపురుపల్లి: గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు సంబంధించిన సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు సూచించారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధి సచివాలయం-1లో బుధవారం ఆయన తనిఖీలు నిర్వహించారు. సిబ్బంది హాజరు, రికార్డులను పరిశీలించారు. సచివాలయ ఉద్యోగులు తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు వేయాలన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సర్వే, పీఎంజేఏవై కార్యక్రమాల అమలుపై గ్రామ వలంటీర్లు కీలకపాత్ర పోషించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈఓపీఆర్డీ అన్నపూర్ణదేవి పాల్గొన్నారు.